యూరియా కోసం రైతుల పడిగాపులు

- వేల్పూర్ మండలం పడిగెల సొసైటీ వద్ద నిరీక్షణ

7

ఎరువుల కొరత లేదు ఆందోళన వద్దు

- అవసరానికి మించి యూరియా తీసుకోవద్దు
- మోర్తాడ్ మండల వ్యవసాయాధికారి హరీష్ కుమార్

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ'



సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ రీజియన్ మేనేజర్ జ్యోత్స్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్ఎం తెలిపారు. ప్రయాణంలో ఇబ్బందులు కలిగితే డయల్ యువర్ ఆర్టీసీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. నిజామాబాద్ రీజినల్ మేనేజర్ 9959226011, ఆర్మూర్ 9959226019, బోధన్ 9959226001, నిజామాబాద్ డిపో-1 9959226016, డిపో-2 9959226017, బాన్సువాడ 9959226020, కామారెడ్డి 9959226018 నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని ప్రకటనలో కోరారు.




ప్రతి రోజూ పావనం

- పుణ్యప్రదం శుభాల మాసం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పండుగలు, పర్వదినాలకు ప్రత్యేకం
- మంగళగౌరి మహాలక్ష్మికి మహిళల పూజలు
- నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శివ కేశవులకు ప్రీతికరమైన శ్రావణ మాసం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మాసంలో వ్రతం లేని రోజుల లేదు. ప్రతీ దినం పవిత్రమైనదే. నెల రోజులపాటు శ్రావణమాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలతో పాటు ఉపవాస దీక్షలను పాటిస్తారు. మహిళలు మంగళవారం మంగళగౌరి వ్రతం సౌభాగ్యం కోసం పూజిస్తే, శుక్రవారం మహాలక్ష్మి అనుగ్రహం కోసం పూజిస్తారు. ఆలయాల్లో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించడానికి భక్తులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. సాధారణ రోజుల్లో సోమవారం, శుక్రవారాల్లో మహిళలు ఉపవాస దీక్షలు పాటిస్తుండగా శ్రావణలో మంగళ, శనివారాలకు ప్రాధా న్యం ఇస్తారు. ఈసారి శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కానుండడంతో అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలకు మహిళలు సిద్ధమయ్యారు.

మిగతా 8వ పేజీలో...

కడుపు 'కోత'





జిల్లాలో ఆగని సి సెక్షన్ ఆపరేషన్లు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆపరేషన్లు అనే తేడా లేదు.. ఏ దవాఖానా చూసినా ఒకే రకంగా ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు చేస్తున్నారు. సాధారణ ప్రసవాల కన్నా కోతలకే మొగ్గుచూపుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మహిళలకు ప్రసవాల సమయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ప్రైవేటులో ప్యాకేజీల పేరున భారీగా ఫీజుల రూపంలో వసూలు చేస్తూ ఈ ప్రసవాలను చేస్తున్నారు. ఆపరేషన్‌లు చేస్తే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించినా ఎవరూ ఖాతరు చేయడం లేదు.

- ప్రైవేటు ఆస్పత్రుల్లో లో 90 శాతం సిజేరియన్లు
- ముహూర్తాలు, మంచిరోజులంటూ ఆరాటం
- సొమ్ము చేసుకుంటున్న దవాఖానాల నిర్వాహకులు
- గత నాలుగు నెలల్లో 3వేల పెద్దాపరేషన్లు..
- సిజేరియన్లలో రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో జిల్లా

నిజామాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తన భర్త పుట్టిన రోజు నాడే తాను బిడ్డకు జన్మనివ్వాలి.. మా పురోహితుడు చెప్పిన రోజునే నేను ప్రసవించాలి.. అనే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ముహూర్తాలు చూసుకొని మరీ సిజేరియన్లకు ఓకే చెబుతూ బిడ్డతో పాటు తల్లులు కూడా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. జిల్లాలో 90 శాతానికి పైగా సిజేరియన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే అవుతున్నాయి. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నారు. గత నాలుగు నెలల్లో జిల్లాలో మొత్తం ప్రసవాలు 4,394 జరగగా అందులో 3,002 ప్రసవాలు సిజేరియన్‌లే కావడం గమనార్హం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో గత నాలుగు నెలల్లో 2,552 ప్రసవాలు జరుగగా 1,197 సాధారణ ప్రసవాలు, 1,355 సిజేరియన్లు జరిగాయి. 1,842 ప్రసవాలు ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగగా అందులో కేవలం 195 సాధారణ ప్రసవాలు, 1,647 సిజేరియన్లు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది.

ప్రైవేటులో 90 శాతం సి-సెక్షన్‌లే..

జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టారీతిన సిజేరియన్ (సి-సెక్షన్) ప్రసవాలు చేస్తున్నాయి. సాధారణ ప్రసవాలకు ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేసే అవకాశాలు ఉండగా సిజేరియన్లకు మాత్రం నాలుగు, ఐదు రోజులు ఆస్పత్రిలో ఉండాల్సి ఉంటుంది. కాబట్టి ప్రైవేటు ఆసుపత్రులు సిజేరియన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో 90 శాతం సిజేరియన్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో సిజేరియన్లు అత్యధికంగా చేస్తున్న జిల్లాలలో నిజామాబాద్ ఐదో స్థానంలో ఉంది. ప్రస్తుతం ఉద్యోగాల పేరుతో, చదువుల పేరుతో మహిళలు పెళ్లిళ్లు చేసుకుంటుండటం, పిల్లలను సైతం ఆలస్యంగా కనడం వంటి కారణాలతో సాధారణ ప్రసవాల కంటే సిజేరియన్లే ఎక్కువగా అవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఒకసారి సిజేరియన్ అయిన వారికి రెండో సారి కూడా ఆపరేషన్ తప్పడం లేదు.

ఫిర్యాదులు వస్తే చర్యలు..

:రాజశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



ప్రైవేటు ఆస్పత్రుల్లో అవసరం లేకుండా సిజేరియన్లు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఎవరైనా బలవంతంగా సిజేరియన్లు చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు ఉంటాయి. ప్రజలు సైతం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. అక్కడ అన్ని వసతులు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలే ఎక్కువగా జరుగుతున్నాయి.

రెండేళ్లలో ప్రసవాల గణాంకాలు

2023-24 ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు..
జిల్లాలో మొత్తం ప్రసవాలు 25,569
ప్రభుత్వ ఆస్పత్రుల్లో: 1,2602
సిజేరియన్‌లు: 6,454, నార్మల్: 6148
ప్రైవేటు ఆస్పత్రుల్లో: 12967
సిజేరియన్‌లు: 10480, నార్మల్: 2487
2024-25 ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు..
జిల్లాలో మొత్తం ప్రసవాలు 22,204
ప్రభుత్వ ఆస్పత్రుల్లో: 10262
సిజేరియన్‌లు: 5323, నార్మల్: 4939
ప్రైవేటు ఆస్పత్రుల్లో: 11942
సిజేరియన్‌లు: 10639, నార్మల్: 1303

దోస్త్ 2025-26 స్పెషల్ అడ్మిషన్

డిచ్‌పల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టరెడ్డి, దోస్త్ కన్వీనర్‌గా కొనసాగుతున్న స్పెషల్ కేస్ స్పాట్ అడ్మిషన్‌ల షెడ్యూల్ విడుదల అయిందని సంపత్ కుమార్ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్‌కు రూ.400 ఫీజును 25 నుంచి 31 తేదీలో చెల్లించాలన్నారు. వెబ్ ఆప్షన్స్ జూలై 25 నుంచి 31 వరకు ఉంటుందన్నారు. వెరిఫికేషన్ సర్టిఫికేషన్ జూలై 31న, సీట్ అలట్‌మెంట్ ఆగస్టు 3 ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ఆగస్టు 6 వరకు, కాలేజీలో స్టూడెంట్స్ సెల్ఫ్ రిపోర్టింగ్ ఆగస్టు 4నుంచి 6 వరకు 7 స్పాట్ అడ్మిషన్ ప్రైవే ట్ అండ్ ఎయిడెడ్ కళాశాల, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ఆగస్టు 11 నుంచి 12 వరకు ఉంటుందని సీవోఈ తెలిపారు.

వచ్చే నెల 16న జ్యోతిర్లింగాలకు ప్రత్యేక రైలు

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 16న జ్యోతిర్లింగాలకు నిజామాబాద్ మీదుగా ప్రత్యేక రైలు ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పీవీ వెంకటేశ్ తెలిపారు. నగరంలోని రైల్వేస్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఐదు జ్యోతిర్లింగాలైన మహాకాళేశ్వరం, ఓంకారేశ్వరం, త్రియంబకేశ్వర్, భీమాశంకర్, గ్రిష్నేశ్వర్, పంచ జ్యోతిర్లింగాల దర్శనంతో పాటు అంబేద్కర్ దీక్షభూమి, జన్మ భూమిని కూడా దర్శించుకోవచ్చని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణా మీదుగా ఉజ్జయిని చేరుకుంటుందన్నారు.



చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీపీ సాయి చైతన్య

కులాస్‌పూర్‌లో దొంగల బీభత్సం

- అర్ధరాత్రి 11 ఇళ్లలో చోరీకి యత్నం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ సాయిచైతన్య

8



వాగ్వాదానికి దిగిన ఐదు గ్రామాల రైతులు

ఐదు గ్రామాల మధ్య జల వివాదం

- తూము నిర్మాణ విషయంలో అభ్యంతాలు
- సర్దిచెప్పిన పోలీసులు, రెవెన్యూ అధికారులు

కరుణించిన వరుణుడు

- జిల్లాలో మోస్తరు వర్షం

నిజామాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మోస్తరు వర్షం కురిసింది. కొద్దిరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతాంగానికి బుధ, గురువారాల్లో కురిసిన వర్షం ఊరటను ఇచ్చింది. జిల్లాలో 24గంటల్లో 37.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యధికంగా డొంకేశ్వర్‌లో 78 మిల్లీ మీటర్ల వర్షం కురువగా భీంగల్‌లో 59.1, చందూర్‌లో 58.2, మోస్రాలో 49.4, డిచ్‌పల్లిలో 48.5, జక్రాన్‌పల్లిలో 48.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని 33 మండలాల్లో వర్షపాతం నమోదైంది. గత కొద్దిరోజులుగా వర్షాలు లేక అన్నదాత ఆకాశం వైపు చూస్తున్న క్రమంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షానికి జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

బోధన్‌లో భారీ వర్షం

బోధన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. చందూర్ మండల కేంద్రంలో 61.0మిల్లి మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. రెంజల్ మండలంలో 41.6మి.మీటర్లు, కోటగిరిలో 7.4మి.మీటర్లు, బోధన్‌లో 39.4మిల్లి మీటర్లు, వర్నిలో 40.6మి.మీటర్లు, ఎడపల్లిలో 45.0మి.మీటర్లు, రుద్రూరులో 45.8మి.మీటర్లు, మోస్రాలో 50.2మి.మీటర్లు, చందూర్‌లో 61.0మి.మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇవ్వకుంటే

నిరాహార దీక్షకు దిగుతా

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల్లో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మరమ్మతులు చేసి పంపిణీ చేయకపోతే నిరాహార దీక్షకు దిగుతానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నగరంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పొంగులేటి వైఖరి సరిగ్గా లేదని అన్నారు. దసరాకే ఇళ్లు ఇస్తామని చెప్పిన మంత్రి ప్రస్తుతం ఇంకో దసరా కూడా దగ్గరికి వచ్చిందని ఇళ్లకు మాత్రం మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు యేటా 3500 ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు ఎన్ని జరిగాయో సమాధానం చెప్పాలన్నారు. స్థలం ఉన్న వారికే ఇళ్లు కట్టుకోవడానికి అనుమతి ఇస్తున్నారని పట్టణ ప్రాంతంలో ఎవరికి స్థలం ఉంటుందని అన్నారు. మీ పార్టీ మిత్రపక్షమైన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భూములు కబ్జా చేశారని చివరికి చెరువులను కూడా వదిలి పెట్టలేదన్నారు. మొదటి విడతలో స్థలం ఉన్న వారితో పాటు లేనివారికి ఇళ్లు నిర్మించి 3500 ఇళ్లు భర్తీ చేయాలన్నారు. రెండవ విడతలో జాగా లేని అర్హులకు ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇళ్లు కట్టేందుకు సహాయం చేస్తుందని ఇందిరమ్మ ఇళ్లపై ప్రధాని ఫొటో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, బైకాన్ మధు, రాఘవేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నియామకం ఇక్కడ పనిచేసేది ఎక్కడో..?

- ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది
- నగర పాలక సంస్థలో వింత ధోరణి
- పెద్దల సహకారంతోనే పని మార్పిడీ
- ఇటీవలే వలస ఉద్యోగుల గుర్తింపు
- సుమారు 100 మంది ఉంటారని సమాచారం
- శానిటేషన్ పనుల్లోకి వెళ్లాలని అధికారుల ఆదేశం



సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో పారిశుధ్య కార్మికులుగా చేరిన కొందరు దర్జాగా ఇతర విభాగాల్లో పనులు చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతోంది. సరిపడా సిబ్బంది లేక నగరంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నగరంలోని ఆరు జోన్‌లలో పనిచేసే కార్మికుల్లో పదుల సంఖ్యలో ఇతర విభాగాల్లోకి వెళ్లిపోయారు. కొంతమంది కార్మి కులకు ఎక్కడ పనిచేస్తున్నారో, ఎక్కడ జీతాన్ని తీసుకుంటున్నారో తెలియడం లేదు. ఎట్టకేలకు రెండు రోజుల క్రితం కార్పొరేషన్‌లోని ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను ఆరా తీశారు.

ఇతర విభాగాల్లోకి..

నిజామాబాద్ మున్సిపల్ స్థాయి నుంచి కార్పొరేషన్‌గా ఏర్పడి 15 సంవత్సరాలకు పైగా అవుతుంది. నగరం నలుమూలల వ్యాప్తి చెంది విస్తరించింది. కార్పొరేషన్‌గా మారిన తర్వాత 60డివిజన్‌లు ఏర్పడ్డాయి. కార్పొరేషన్ పరిధిని 6జోన్‌లుగా విభజించారు. నగరంలో పారిశుధ్య పనుల కోసం వందలాది మంది కార్మికులను తీసుకున్నారు. ప్రస్తుతం నగర కార్పొరేషన్ పరిధిలో సుమారు 1200మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. పట్టణ అభివృద్ధి సంస్థగా రూపాంతరం చెందాక ఒక్కో జోన్‌లో సుమారు 150నుంచి 200మంది పారిశుధ్య కార్మికులకు పనిచేస్తున్నారు. అయితే పలువురు కార్మికులు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని కంప్యూటర్ ఆపరేటర్లుగా, జవాన్‌లుగా, గార్డెనింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారు.

ఇటీవల మొదలైన ఆరా..

నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ పారిశుధ్య విభాగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను తెలుసుకుని ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారనేది ఆరా తీశారు. గత రెండు రోజుల క్రితం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం శానిటేషన్ విభాగంలో చేరి ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు. వెంటనే ఎవరి స్థానంలో వారు చేరాలని ఆదేశాలు జారీచేశారు.

వీఆర్‌ఏల సర్దుబాటుతో..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీఆర్‌ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ శాఖల్లో వారిని సర్దుబాటు చేసింది. చదువుకున్న వారిని జూనియర్ అసిస్టెంట్, వార్డు ఆఫీ సర్లు తదితర పోస్టులు కేటియించారు. చదువురాని వీఆర్‌ఏలను పారిశుధ్య కార్మికులకుగా మునిసిపల్ శాఖలో కేటాయించారు. నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 50మంది వీఆర్‌ఏలను పారిశుధ్య విభాగంలో కేటాయించారు. ఇందులో చాలా మంది శానిటేషన్ విభాగంలో కాకుండా గార్డెనింగ్, తదితర విభాగాల్లో పనిచేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ వీరిని గుర్తించి తిరిగి శానిటేషన్ విభాగంలోకి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు.

ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో గుర్తిస్తున్నాం..

:రవిబాబు, డిప్యూటీ కమిషనర్, నగరపాలకసంస్థ

శానిటేషన్ విభాగంలో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో గుర్తిస్తున్నాం. ఇతర విభాగాల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి వారిని మళ్లీ పారిశుధ్య విభాగంలోనే పనిచేసేలా చర్యలు చేపడుతున్నాం. కొందరు చదువుకున్నవారు ఇతర విభాగాల్లో పనిచేసేలా చూస్తున్నాం.

వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

సిరికొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాని, గ్రామాల్లో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగి, తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. డబుల్‌బెడ్ రూంల ఇళ్ల సముదాయాన్ని సైతం సందర్శించిన కలెక్టర్ అర్హులైన వారికి కేటాయించేలా జాబితాను రూపొందించాలన్నారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరాతీశారు. పాఠశాలల నిర్వహణ మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ రవీందర్‌ను అడిగి తెలుసుకు న్నారు. పీఏసీఎస్ గోడౌన్‌ను పరిశీలించి ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ఎరువులు పక్కాదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో, స్థానిక అధికారులు ఉన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

నిజామాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ లక్ష్యాల సాధనకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచన నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ

మిగతా 8వ పేజీలో...

భారతదేశం కులమతాల సామూహం: ఎమ్మెల్యే



చర్చిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్ని మండల కేంద్రంలోని సత్యనారాయణ పురం గ్రామంలో గురువారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సిఎస్‌ఐ చర్చిని ప్రారంభించారు. భారతదేశం కుల మతాల సామూహమని, మన ఆచారాలను గౌరవించడం కూడా మానవత్వంగా ఆయన పేర్కొన్నారు. సమాజానికి, శాంతికి ప్రేమను ప్రబోధించిన శాంతి దూత దైవ కుమారుడు యేసు క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలుగా ఆయన బోధించారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా శాంతి, సామరస్యాలు పాటిస్తూ సమస్త మానవాళికి సుఖ శాంతులను ఆదరించాలని యేసు ప్రభువు కోరారని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, బాబా, గోపాల్, నేమాని రఘు, సాయిబాబా పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

● అడిషనల్ కలెక్టర్ అంకిత్



పాఠశాలలో మొక్కలు నాటుతున్న అడిషన్ కలెక్టర్ అంకిత్

ఆర్మూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆర్మూర్ మండలంలోని పిప్రి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాలను గురువారం పరీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాల పరిసరా ప్రాంతా లను, మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు.అనంతరం పాఠశాల ఆవ రణలో మొక్కలను నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటి సం రక్షణకు కృషి చేయాలన్నారు.పర్యారణ పరిరక్షణకు చెట్లు ఎంతో తోడ్పాడుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో శివాజీ, ఎంపీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి మురళికాన్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలి

● సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్,జూలై24(ఆంధ్రజ్యోతి): స్థానిక స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన రుచికరమైన, వివిధ రకాలైన ఆహార పదార్థాలను ఆర్డర్ చేయాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. మహిళలకు స్థిర ఆదాయ మార్గాలను కల్పించాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపర్చడం స్వయం ఆధారితను ప్రోత్సహించే దిశగా పరిపాలన ఓ సత్సంకల్ప పద్దతిలో కొనసాగుతుందన్నారు. అనంతరం బోధన్, ఎడపల్లి, సాలూర, రెంజల్ మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు బేస్ లైన్ టెస్టులు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఎంఈవోలు స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు అయితే పర్యవేక్షణను తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన అమలు సమీక్షించడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

న్యాయం చేయాలంటూ భర్తపై, భార్య ఫిర్యాదు



బీర్కూర్‌లో మాట్లాడుతున్న జ్యోతి

బీర్కూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి):బీర్కూర్‌కుచెందిన నల్లజేరు జ్యోతి అనే మహిళా తన భర్త నర్రసాయిలుపై గురువారం బీర్కూర్‌పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బీర్కూర్ కు చెందిన నర్రసాయిలు అనే వ్యక్తి తనకు మాయ మాటలు చెప్పి 16ఏళ్ల క్రితం తనను కులాంతర వివాహం చేసు కున్నాడని జ్యోతి తెలిపింది. దళిత కులానికి చెందిన తనను కులంపేరుతో దూషిస్తూ చిత్ర హింసలు పెట్టే వాడని ఫిర్యాదులో పేర్కొంది. కొడుకు పుట్టిన కొన్నాళ్లకు తనను ఇంట్లోంచి గెంటేశాడని తెలిపింది. ఇళ్లు కట్టిస్తా నని, పొలం తన పేరుపై చేయిస్తానని, రూ.20 లక్షలు ఇస్తానని ఎన్నో మాట లు చెప్పి తనను వివాహం చేసుకుని వదిలేశాడని, పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

బందోబస్తు మధ్య అంత్యక్రియలు

నవీపేట,జూలై24(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంలో దర్శనం అపూర్వ అలియాస్ స్రవంతి(34)అనే వివాహిత మహిళ అంత్యక్రియలు గురువారం సాయంత్రం ప్రశాంతంగా జరిగాయి. గత మంగళవారం రోజున అపూర్వ తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అపూర్వ మృతిపై ఆమె పుట్టింటి వారు అనుమానాలు వ్యక్తం చేశారు. మృతురాలి సోదరులు గల్ఫ్ నుండి వచ్చే వరకు అంత్యక్రియలను నిలిపివేశారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.గురువారం సాయంత్రం అభంగపట్నంలో మృతురాలు అపూర్వ అంత్యక్రియలు నిర్వహించగా ముందు జాగ్రత్త చర్యగా ప్రత్యేక పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వినయ్‌లు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు గ్రామంలో మకాం వేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నాగరాజు(ఫైల్)

ముప్కాల్, జూలై24(ఆంధ్రజ్యోతి): బాల్కొండ, మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాల్కొండ కు చెందిన గుమ్ముల నాగరాజు (53) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఎంఈవో కార్యా లయం ముందు రెండు పశువులు పొట్లడుకుంటూ రోడ్డుపై రాగ అదే సమయంలో గ్రామంలో నుంచి పాత బస్టాండ్ వైపు ద్విచక్ర వాహనం పై వస్తుండగా పశువులు పొట్లడు కుంటూ రాజు వాహనాన్ని ఢీ కొట్టాయి. దీనితో రాజు వాహనం తో పాటు రోడ్డు పై పడటం తో తలకు గాయమై చెవిలో నుండి రక్తం వచ్చింది. అయణ్ను 108 వాహనం లో నిజామాబాదు ఆసుపత్రి తరలించాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు మిత్రులు తెలిపారు. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు వారు తెలిపారు. మృతునికి భార్య, ఒక్క కొడుకు ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

● డీఆర్డీవో పీడీ సాయగౌడ్



మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ సాయగౌడ్

కమ్మర్‌పల్లి/బోధన్/వేల్పూర్/జూలై24: (ఆంధ్రజ్యోతి) రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేట్టి అమలు జరుపుతున్న వనమహోత్సవ కార్యక్రమంలోభాగంగా నాటిన మొక్కలను అదేస్ఫూర్తితో వాటిని సంరక్షించేబాధ్యతగా గుర్తించాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి డీఆర్డీవో పీడీసాయగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో వనమహోత్సవంలో భాగంగ మొక్కలు నాటా రు.అంతకు ముదు మండలం లోని గ్రామాలలో చేపడతున్న ఇందిరమ్మఇళ్ల నిర్మాణం, పారిశుధ్యం, సీజనల్ వ్యాదులు తీసుకోవాలసిన జాగ్రత్తలు అరోగ్యపరీక్షులు వన మహో త్సవం తదితర కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించి పనులపురోగతిని అడిగి తెలుసుకున్నారు.స్థానికఎంపీడీవో రాజాశ్రీనివాస్, తహ సీల్దార్ ప్రసాద్,కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు,ఈజీఎస్, ఇరిగే షన్, హౌసింగ్ ఏఈలు, ఎంపీ వో, ఏపీవో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్అసిస్టెంట్‌లు తదితర అధికారులు పాల్గొన్నారు.

● హసాకొత్తూర్‌లో మాస్ ప్లాంటేషన్

మండంలోని హసాకొత్తూర్‌లో గురువారం వనమహోత్స కార్యక్రమాన్ని లో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక అరోగ్యఉప కేంద్రం ఆవరణలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య, కిసాన్ ఖేత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏనుగు మనోహర్, కుందేటి శ్రీనివాస్, పెద్ది సృజన్, ఈజీఎస్ ఫీల్డ్అసిస్టెంట్ హరీష్, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడి టీచర్లు గ్రామ మహిళాసంఘాల సభ్యులు ఉపాది హామీకూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో: నేలపై ఉన్న అన్ని ప్రాణులకు ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకొని వాటిని పరిరక్షించాలని బాల్కొండ నియోజక వర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనీల్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆ యన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాల న్నారు. మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి బావితరాలకు అహ్లాదకరమైన పర్యావరణం అందించాలన్నారు. ప్రతీ ఒక్కరు వారింటి ముందు ఐదు మొక్కల చొప్పున నాటా లన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, సౌడశ్రీనివాస్, రంగు కిషోర్‌గౌడ్, సౌడ జయరాజ్, ఆశన్నగారి సురేష్, పెద్దోళ్ల వినోద్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సౌడమరియా,కూలీలు పాల్గొన్నారు.

బోధన్‌లో: బోధన్ పట్టణంలోని వీక్లి మార్కెట్‌లో గల ఐడీఎస్ఎండీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక షాప్ సీజ్ చేయడం జరిగిందన్నారు. మార్కెట్ నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు చేపట్టామన్నారు. మార్కెట్‌లో సౌకర్యాల నిర్వహణ పట్ల వారు సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం దుకాణ సముదాయాల నుంచి రావాల్సిన బకాయి పన్నులను వసూలు చేశారు.

● ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రతీఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాల్సిన మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. గురువారం బోధన్‌లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు నాటి ప్రతీ ఒక్కరు సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ముప్కాల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి):మండలంలోని గురుకుల హాస్టల్‌ల్లో విద్యార్థుకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని బాల్కొండ మండల ప్రత్యేకాధికారి రసూల్‌బీ అన్నారు. గురువారం బాల్కొండ గ్రామంలో గల మైనార్టీ హాస్టల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా విద్యార్థులను హాస్టల్‌లో గల ఇబ్బందలను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన కూరగాయలతో మెను ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచిం చారు. ప్రతీ విద్యార్థికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి, ఎంపీవో గంగామోహన్, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి పులి చెరువు పరిశీలన



అలుగును పరిశీలిస్తున్న అధికారులు

ఎడపల్లి/బోధన్,జూలై24(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి గ్రామ శివారులోని పులిచెరువు అలుగునుగురువారం ఇరిగేషన్ ఏఈలు, ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారురానున్న మూడురోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చెరువులలోకి వరద నీరు అధికమైతే గ్రామానికి ఏమైనా ముప్పుఉందా,వర్షాలు అధికంగా పడితే అలుగుల ద్వారా వరద నీరు వెళ్తుందా లేదా అని పరిశీలించారు. చెరువు అలుగును పరిశీలించిన వారిలో ఇరిగేషన్ ఏఈలుకుశాల్,శ్రీకాంత్, ఎంపీవోమన్మోహన్‌శాస్త్రి,కార్యదర్శి నాగరాజుగౌడ్ ఉన్నారు.

బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో గల దామర చెరువు కట్టను, తూములను గురువారం బోధన్ ఎంపీడీవో బాల గంగాధర్‌తో పాటు తహసీల్దార్ విఠల్, నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించారు. చెరువుకు సంబంధించిన కాలువల ద్వారా సాగునీటిని పంట పొలాలకు నిరంతరాయంగా అందించేందుకు ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెరువులో ఉన్న ఒక తూముకు మరమ్మత్తులు అవసరమని గుర్తించామన్నారు. వర్షాకాలం అనంతరం మరమ్మత్తులు చేపడతామని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

ముప్కాల్,జూలై 24 (ఆంధ్రజ్యోతి):మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన షీటీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజనల్ షీటీం కానిస్టేబుల్ విఘ్నేష్, సుమతిలు విద్యార్థులకు సూచించారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షీటీంపై అవగాహనకల్పించారు.ఈవ్‌టీజింగ్‌కు గురైతేభయపడకుండా షీటీంనెంబర్ 8712659795 లేదా100కు డయల్ చేయాలని, విద్యార్థుల పేర్లు గోప్యంగాఉంచుతామని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో మూడు కంప్యూటర్లు, ప్రింటర్ల వితరణ

మోర్తాడ్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రా మిక వేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి రూ.లక్ష 50వేల విలువగల మూడు కంప్యూటర్లు, ఒక ప్రింటర్‌ను గురువారం బహూకరించారు. వీటిని ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్, న్యావనంది గణేష్, పీడీ శ్యాంలు పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్యాం, ఉపాధ్యాయులు అశోక్, రవీందర్, దీపిక, శకుంతల, అనిత, ఇందిరా, భూలక్ష్మీ పాల్గొన్నారు.

బషీరాబాద్ ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ల్లో అడ్మిషన్లు

కమ్మర్‌పల్లి, జూలై 24: (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఎలక్ట్రిషన్, డీజిల్ మెకానిక్ అధునాతన కోర్సులుఅయిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ట్రేడ్స్‌లలో అడ్మిషన్లు జరుగుచున్నాయని ఆసక్తిగల విద్యార్థులు దరకాస్తులు చేసుకోవాలని బషీరాబాద్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు, ఇంటర్ ఫేల్, పాసైన, ఆపైచదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశమన్నారు. జీవితంలో త్వరగా స్థిరపడాలనుకునేవారికి ఇది మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడా నికి మీకుదగ్గరలో ఉన్న మీసేవాకేంద్రాలలో సంప్రదించాలన్నారు. మీయొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్‌చేసి వెబ్‌సైట్‌లో వఅప్లై చేయాలని అంతకుముందు ఎస్సెస్సీ మెమో ప్రకారం మీఅధార్‌లో పుట్టినతేదీ సరిచూసు కోవాలన్నారు. 16 సంవత్సరాలుపైబడిన అభ్యర్థులు అర్హులని, కోర్సుల వివరాలు, విద్యార్థతలకు వెబ్‌సైట్ చూడాలన్నారు అదనపు సమాచారం కోసం 850066380 8106795400 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోటగిరి,జూలై24(ఆంధ్రజ్యోతి): కోటగిరి ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోటగిరి మండల ప్రత్యేక అధికారి అలీం హైమద్ సూచించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉమ్మడి మండలంలోని గ్రామాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ మండల ప్రత్యేక అధికారి రోహిత్ రెడ్డి, ఎంపీడీవోలు చందర్, శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవోలు శ్రీనివాస్ రావు, శంకర్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

27న అలయ్..బలయ్ సభ

బాన్సువాడటౌన్ , జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27న కామారెడ్డిలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలయిబలయి సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అలయిబలయి కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక , ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకట్‌స్వామి , ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ , ఎల్లారెడ్డి ఎమెమల్యే మదన్‌మోహన్‌రెడ్డి , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత్‌రావు , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌లు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ముప్కాల్/కమ్మర్‌పల్లి/వేల్పూర్,జూలై24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యా సంఘాల పోరాట సమితి బాల్కొండ మండల ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం గురువారం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను, ఆర్థిక పరమైన సమస్యలు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించాలని , పీఆర్‌సీ వెంటనే అమలు చేయాలని, అన్నిక్యాడర్‌ల ఉద్యోగుల,బదిలీలు, ప్రమోషన్‌ల షెడ్యుల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట రాజేశ్వర్, సాయికుమార్, సురేష్, చంద్రశేఖర్, రమేష్, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో:ఉపాధ్యాయులు,ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి సత్యానంద్ డిమాండ్ చేశారు. పెండిం గ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లిం చాలని పీఆర్సీ రిపోర్టును అమలు పర్చాలని తదితర డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఆయనతోపాటు టీఎస్ యూటీఎఫ్ కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు సింగరి రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేల్పూర్: ఉద్యోగా ఉపాధ్యాయ , విద్యారంగ, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్, పీఆర్‌సీ బకాయిలు, సీపీఎస్ రద్దు తదితర సమస్యలను పరిష్కరిం చాలని గురువారం ఉపాధ్యాయులు డిప్యూటి తహసీల్దార్ శ్రీకాంత్ వినతి పత్రం అంద జేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. మల్లేష్, డీటీఎఫ్ జిల్లా నాయకులు దాస్ లు తెలిపారు.

అలీసాగర్ నీటిని విడుదల చేయాలి

రెంజల్,జూలై24(ఆంధ్రజ్యోతి): రైతులు వరినాట్లు వేసి నీటి కోసం ఎదురు చూస్తే పాలకులు మాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశం సాయిలు, మౌలానా, రాఘవేందర్, వికార్ పాషా, రాజు, సుధాకర్ రావు, రాందాస్, ఫెరోజ్, సాయిలు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి



పొతంగల్‌లో మాట్లాడుతున్న ఎస్సై

కోటగిరి ,జూలై24(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు యువత జీవితాన్ని నాశనం చేస్తాయని వాటికి దూరంగా ఉండాలని కోటగిరి ఎస్ఐ సునీల్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం నేరమని చట్టపరమైన శిక్షకు లోనవుతారని హెచ్చరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మైనర్‌లు వాహనాలు నడిపితే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు నాగనాథ్, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

మెండోర: నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సుహాసిని యువతి యువకులకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి కుటుంబాలను చిన్నబిన్నం చేస్తున్నాయని కన్న తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని కుటుంబానికి చేదోడువాదోడిగా నిలవాల్సిన బాధ్యత యువత ఉందని ఎస్సై సూచించారు. గంజాయి మత్తుకు మోస పోవద్దని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి

మాక్లూర్ , జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, కర్యకర్తలు ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాదర్ అన్నారు. గురువారం మండలంలోని మామిడిపల్లిలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు అధిక శాతం కేంద్ర నిధులేనని ప్రజలకు రేషన్ బియ్యం ఆరు కిలల్లో 5 కిలోలు మోదీ ఇస్తున్నారని, పల్లెల్లో మరుగుదొడ్లు, వైకుంఠా దామాలు, సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణాలు కేంద్ర నిధులేనని ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతే ధ్యేయంగా పనిచేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా సంక్షేమంలో అభివృద్ధిలో విఫలం అయ్యిందన్నారు. గ్రామాలలో రిజర్వేషన్లు ఏ కేటరిగిలో వచ్చిన పోటీ చేయడానికి సిద్దంగా ఉండాలని కోరారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడట్లు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కష్టపడితే స్థానిక ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గంగోని మమత, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, ప్రధాన కార్యదర్శులు రమేష్‌నాయక్, రాజేందర్‌రెడ్డి, సంజీవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధి సహకార సంఘాలు



ఎరువుల స్టాక్ వివరాలు తెలుసుకుంటున్న క్లస్టర్ అధికారి కవిత

నసురుల్లాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి):రైతులకు సేవలు అందించ డంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలు పనిచేస్తున్నాయని దుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం దుర్కి సహకార సంఘ పరిధిలో గల దుర్కి, అంకోల్ తండా ద్వారా జరు గుతున్న ఎరువుల అమ్మకాలను, ఎరువుల నిలు వలను క్లస్టర్ అధికారి కవితతో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతు లకు ప్రభుత్వా నికి మధ్య వారధిగా సహకార సంఘాలు పనిచేస్తు న్నాయని, రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నర్సింలు, సహకార సంఘ కార్యదర్శి సుధాకర్, సేల్స్‌మెన్ సంఘ సిబ్బంది, రైతులు, నాయకులు నారా గౌడ్ పాల్గొన్నారు.

పురానిపేట్‌లో మహిళా శక్తి సంబురాలు

బీమ్‌గల్ రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పురానిపేట్ గ్రామలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబురాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సయ్య పాల్గొని ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీలేని రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నె సురేందర్, బొదిరె స్వామి, శివక్రాంతి, సురేష్, రమేష్, ఐకేపీ సీసీలు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, ఏడెల్లి రవి, పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిపేట , జూలై 24 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని తల్వేద, చిమ్‌రాజ్‌పల్లి, చౌడమ్మ కొండూర్ గ్రామాలలో అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిప్పెర సాయిరెడ్డి, గంగారెడ్డి, లోక శ్రీనివాస్, నితిన్, మెండు శ్రీకాంత్, అరుణ్, మన్నె సాగర్, తదితరులున్నారు.

పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం

● బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

బాన్సువాడటౌన్,జూలై 24(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపురలో ఒకే భవనంలో మూడు పాఠశాలల కొనసాగుతుండడంతో గురువారం సబ్‌కలెక్టర్ కిరణ్మయి పాఠశాలను తనిఖీ చేశారు. అరాఫత్ కాలనీ, వీక్లీ మార్కెట్ పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మిస్తున్నందున ఆ పాఠశాలల విద్యార్థులు ఒకే చోట విద్యాబోధన చేస్తున్నారని ఆమె తెలిపారు. నూతన భవన నిర్మాణముల గురించి ఉన్నతాధికారులకు సమాచారం అందించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఆమెవెంట ఎంఈవో నాగేశ్వరరావు తదితరులున్నారు.

ఏర్గట్ల పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ

ఏర్గట్ల, జులై 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి తనిఖీ చేశారు.అందులో భాగంగా రికార్డులు, కేసు డైరీలు,నిత్యకార్యకలాపాల నమోదును పరిశీలించారు. నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. గ్రామాల్లో నిఘా పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ సీఐపొన్నం సత్యనారాయణ, ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వేల్పూర్‌లో చౌడేశ్వరీ మాత జన్మదిన వేడుకలు

వేల్పూర్,జూలై24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో గురువారం చౌడేశ్వరి మాతఆలయంలో దేవాంగ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి మాత జన్మదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం ప్రత్యేక పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మొరం తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవీపేట,జూలై24(ఆంధ్రజ్యోతి): మండలంలోని నిజాంపూర్ శివారులో బుధవారం సాయంత్రం అక్రమంగా మొరం తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని తుంగినికి చెందిన రైతు గైని గంగాధర్ తహసీల్దార్ వెంకట రమణకు గురువారం వినతిపత్రం సమర్పించారు. తుంగినికి చెందిన పలువురు వీడీసీ సభ్యులు మండలంలోని నిజాంపూర్ శివారులో తనపొలం పక్కనే ఉన్నస్థలంలోఅక్రమంగామొరం తవ్వకాలు జరిపారని వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మాక్లూర్,జూలై24(ఆంధ్రజ్యోతి):వర్షాకాలం ప్రారంభమైన దృశ్య అధికారులు గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంపీడీవో బ్రహ్మానందం సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా అధికారుల పనితీరును ప్రజలకు చేరవల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆయన ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, మండల వ్యవసాయశాఖ అధికారిపద్మ, అధికారులు పాల్గొ న్నారు.

వానరానికి అంత్యక్రియలు

మెండోర , జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వానరానికి భజరంగ్ దళ్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరెంట్ షాక్‌తో వానరం మృతి చెందిన విషయం తెలువగానే భజరంగ్‌దళ్ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని హిందూ సంప్రదాయం ప్రకారం వానరాన్ని తీసుకెళ్లి అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ మండల అధ్యక్షుడు కండెల సాయి, అజేయ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

కాంబోడియాలో సైబర్ మోసాలు..
105 మంది భారతీయుల అరెస్టు

- 138 ప్రాంతాల్లో కాంబోడియా పోలీసుల దాడులు
- 3,075 మంది అనుమానితుల పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24: కాంబోడియా కేంద్రంగా చైనా సైబర్ నేరగాళ్లు నిర్వహిస్తున్న కాల్ సెంటర్లపై అక్కడి పోలీసులు దాడులు జరిపారు. 15 రోజుల పాటు.. 138 ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో మొత్తం 3,075 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులున్నారు. నిజానికి భారతీయులను ఉద్యోగాల పేరుతో కాంబోడియా, మయన్మార్ వంటి దేశాలకు తీసుకెళ్తున్న చైనా సైబర్ కేటుగాళ్లు.. వారిని అక్కడ నిర్బంధిస్తున్నారు. బలవంతంగా సైబర్ నేరాల కాల్ సెంటర్లు నిర్వహించేలా చేస్తున్నారు. మాట వినకుంటే.. కరెంటు షాకులివ్వడం, తిండితిప్పలు లేకుండా చేస్తూ.. హింసిస్తున్నారు. దీనిపై భారత ప్రభుత్వం పలు దఫాలుగా కాంబోడియా ప్రభుత్వంతో చర్చించింది. ఈ క్రమంలో కాంబోడియా పోలీసులు ఈ దాడులు జరిపారు. అరెస్టయిన వారిలో భారతీయులతోపాటు.. వివిధ దేశాల పౌరులు ఉన్నారు. కాగా.. ఈ దాడుల్లో అరెస్టయిన 105 మంది భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అమెరికాలో భారీగా పడిపోయిన జననాల రేటు

న్యూయార్క్, జూలై 24: అమెరికాలో సంతానోత్పత్తి దారుణంగా పడిపోతోంది. గతంలో ఎప్పుడూ లేనంత తక్కువగా గత ఏడాది జననాల రేటు నమోదైంది. 2024కు సంబంధించి వ్యాధి నియంత్రణ, నివారణ సెంటర్లు (సీడీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో సంతానోత్పత్తి తగ్గిపోయిన విషయం స్పష్టమైంది. జనాభా భర్తీ రేటు ప్రకారం సగటున ప్రతి మహిళకు 2.1 కంటే ఎక్కువగా పిల్లలు ఉండాల్సిన తరుణంలో.. అమెరికాలో జననాల రేటు 1.6 కంటే తక్కువగా నమోదైందని సీడీసీ వెల్లడించింది. 1960ల్లో యూఎస్‌లో జననాల రేటు సుమారు 3.5గా ఉంది. ఆ తర్వాత నుంచి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. జననాల రేటు తగ్గిపోతోందన్న హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం సంతానోత్పత్తిని పెంచడానికి ఇటీవల చర్యలు చేపట్టింది.

గర్భిణి అనుమానాస్పద మృతి

- భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త
- స్థానికులు గమనించడంతో పరారీ

బెంగళూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలోని హెబ్బారు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్టు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే వారు హెబ్బారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సుమన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, శివం కోసం గాలిస్తున్నారు. సుమన మృతికి కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

న్యూఢిల్లీ, జూలై 24: మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాత తేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాలను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసింది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్టు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కోగా') ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

ఇదేం తీర్పు?

- నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగళూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేస్‌లు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది. గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లోకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించారు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు. "ఇదో కిరాతక హత్య. సోషల్ మీడియాలో పోస్టు చేశారనే కారణంగా రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హతమార్చారు. నిందితులు దర్శన్, పవిత్రగౌడ సహా అందరి కండిషన్ బెయిల్‌ను రద్దు చేయాలి" అని ఆయన కోరారు. కాగా, దర్శన్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ మరో కేసును వాదించేందుకు వెళ్లడంతో లిఖితపూర్వక వాదనల కోసం వారంరోజుల గడువు ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. దీంతో బెయిల్ రద్దు కావచ్చునని నిందితులలో భయం పట్టుకుంది. నిందితులకు వ్యతిరేకంగానే తీర్పు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 'డెవిల్' సినిమా షూటింగ్ కోసం నటుడు దర్శన్ థాయ్‌లాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

- ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ
- బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన

న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయితే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

జడ్జీల నియామకంలో జాప్యంపై విచారణ

- రెండు వారాల తర్వాత చేపట్టనున్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూలై 24: జడ్జిల నియామకంపై కొలీజియం చేస్తున్న సిఫార్సులను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపేందుకు గురువారం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. రెండు వారాల తరువాత విచారణ చేపడుతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్లను 2023లోనే లిస్టు చేశారని, అనంతరం ఆకస్మికంగా వాటిని జాబితా నుంచి తొలగించారని సీనియర్ న్యాయవాది అరవింద్ దాతర్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు



పచ్చల నడ్కుడ సొసైటీ వద్ద యూరియా కోసం భారులు తీరిన రైతులు

వేల్పూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల సొసైటీ వద్ద గురువారం రైతులు యూరియా కోసం పడిగాపులు కాచారు. ఉదయం నుంచే రైతులు యూరియా కోసం క్యూ కట్టారు. వరినాట్లు వేసే సమయం మొక్కజొన్న, సోయాబిన్ పంటల కోసం యూరియాకు డిమాండ్ పెరిగింది. యూరియా కోసం ఒక్క సారి రైతులు ఎగబడడంతో సొసైటీ వద్ద రైతులు నువ్వు ముందా నేను ముందా అనే వాతావరణం నెలకొంది. మొక్కజొన్న పంట, వరి, సోయాబిన్ పంటల విస్తీర్ణంలో సాగుచేయడంతో ప్రస్తుతం యూరియా అవసరం ఎక్కువయ్యింది. దీంతో రైతులు యూరియా కోసం భారులు తీరారు. అనంతరం రైతులం దరు ఒక్కటై ఒక్కొక్క రైతుకు మూడు బస్తాల యూరియా చొప్పున తీసుకోడానికి రైతులు ఒప్పుకోవడంతో పరిస్థితి సాకుకూలంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఏవో శృతి మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని రైతులు యూరియా దొరకదేమోనన్నా ఆందోళన చెందవల్సిన అవసరం లేదని అన్నారు. పంటల సాగులో అవసరమైన సమయంలో ప్రతీ రైతుకు యూరియా అందుబాటులో ఉంటుందన్నారు.

ఎరువుల కొరత లేదు ఆందోళన వద్దు

- అవసరానికి మించి యూరియా తీసుకొని కృత్రిమ కొరత సృష్టించొద్దు
- మండల వ్యవసాయాధికారి హరీష్ కుమార్

మోర్తాడ్ , జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోర్తాడ్, శెట్‌పల్లి సొసై టీ పరిధిలో రైతులకు యూరియా కొరత లేదని సొసైటీలలో యూరియా నిల్వలు రైతులకు సరిపడా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి హరీష్ కుమార్ తెలిపారు. గురువారం శెట్‌పల్లి సొసైటీలోని గోదాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమకు సరిపడా యూరియా తీసుకోవాలని అవసరానికి మించి యూరియా తీసుకొని కృత్రిమ కొరత సృష్టించ వద్దని కోరారు. ఇప్పటి వరకు మండలానికి 2205 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని, ప్రతీ రోజు మండలానికి 40 నుంచి 60 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. మండలంలోని రైతులు ఎవరూ యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.



యంచ గోదావరి వద్ద నుంచి బిందెలతో జలాలను తీసుకువస్తున్న గ్రామస్థులు

వర్షాలు కురువాలని గ్రామస్థుల పూజలు

- గోదావరి జలాలతో దేవత మూర్తులకు అభిషేకం

నవీపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాలు బాగా కురువాలని కోరుతూ మండలంలోని యంచలో గురువారం గోదావరి జలాలతో దేవతా మూర్తులకు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పువాయిద్యాలతో స్థానిక గోదావరి వద్ద వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం బిందెలతో గోదావరి జలాలను తీసుకుని స్థానిక ఆలయాల్లో దేవత మూర్తులకు అభిషేకం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

అటవీ భూముల్లో పంటల తొలగింపు

- అటవీ భూమిని ఆక్రమించి పంటలను సాగు చేసిన తండా వాసులు
- పోలీసు సహాయంతో పంటలను తొలగించిన అటవీ అధికారులు



అటవీ భూమిలో పంటను ధ్వంసం చేస్తున్న అధికారులు

పెద్ద కొడప్‌గల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి తండా పరిధిలో సర్వేనెంబర్ 118, 275 అటవీ భూములలో తండావాసులు పంటలు సాగు చేయగా గురువారం వాటిని తొలగించినట్లు బాన్సువాడ డీఎఫ్‌వో సునీత తెలిపారు. అటవీ భూములను తండా వాసులు ఆక్రమించి పంటలు సాగు చేశారని, ఈ విషయం తమకు తెలియడంతో వారిని ఎన్నిసార్లు నివారించినా వినకపోవడంతో పోలీసుల సహాయంతో అటవీ భూములలో వేసిన పంటలను ధ్వంసం చేశామని తెలిపారు. సర్వే నెంబర్ 118, 275లో సుమారు 17 వందల ఎకరాల భూమి ఉండగా, ఇందులో సుమారుగా 70 నుంచి 80 ఎకరాలలో భూమి ఆక్రమణకు గురైందన్నారు. ఇందులో నుంచి తాము 25 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని, ఈ భూమిలో మొక్కలను నాటుతామని తెలిపారు. మిగతా ఆక్రమణకు గురైన భూములను త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. అయితే తండా వాసులు మాట్లాడుతూ.. అటవీ శాఖ అధికారులు కేవలం కొంతమంది ఆక్రమించిన భూములను మాత్రమే స్వాధీనం చేసుకుంటున్నారని మిగతా వాటి జోలికి వెళ్లడం లేదని, వారికొక న్యాయం తమకొక న్యాయమా అంటూ ప్రశ్నిస్తున్నారు. వాటిని కూడా అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోకుంటే తాము ఊరుకోబోమని హెచ్చరించారు.

'బాబల్ గాం' సమస్యలు పరిష్కరిస్తాం

- కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ చందర్



విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్

పెద్ద కొడప్‌గల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో గత రెండు సంవత్సరాల క్రిందట విలీన గ్రామంగా ఏర్పడిన బాబల్‌గాం సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ చందర్ స్పష్టం చేశారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా ఎడిషన్‌లో బాబల్‌గాం బాధలు తీర్చండి సారూ కథనం ప్రచురితం కాగా, స్పందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గ్రామాన్ని సందర్శించి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ చందర్ గ్రామాన్ని సందర్శించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలో ఇంక ఏ శాఖలు ఉన్నవి, కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్‌గల్ మండల పరిధిలో ఏ శాఖలు నిర్వ హణలోకి వచ్చాయనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశ రథ్, జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్,పెద్ద కొడప్‌గల్ ఎంపిడివో లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంఈవో ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- ఓటర్ లిస్టు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి
- అడిషనల్ కలెక్టర్ చందర్

నసురుల్లాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ చందర్ అన్నారు. గురువారం నస్రులాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు లబ్ధిదారులు త్వరగా చేపడితే విడుతల వారీగా లబ్ధిదారులకు బిల్లులు అందుతాయని ఆయన తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలను వార్డు వైస్‌గా ఓటర్ లిస్టు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ సంగమేశ్వర్, ఏపీఓ సౌజన్య, టెక్నికల్ అసిస్టెంట్ బలరాం, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సదస్సు ముగింపులో మాట్లాడుతున్న టీయూ రిజిస్ట్రార్

అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- టీయూలో రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి

డిచ్‌పల్లి,జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు ఎర్త్‌సమ్మిట్ నిర్వహించి అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ సమ్మిట్ అభిప్రాయ పడిందని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి అన్నారు. వర్సిటీలో అర్థశాస్త్ర విభాగాధిపతి డా.పున్నయ్య ఆధ్వర్యంలో ఎంపవరింగ్ ఇండియా 2047 స్ట్రాటజిక్స్ ఫర్ సస్ స్టేబుల్ డెవలప్‌మెంట్ అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు రిజిస్ట్రార్ హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 2020 సంవత్సరం మిలినియమ్ డెవలప్‌మెంట్ కోర్సు ద్వారా పేదరికం తగ్గించుకోవాలని నిర్దేశించుకున్నారని తెలిపారు. 2002లో దక్షిణ ఆఫ్రికలో జరిగిన సదస్సులో స్నేహ పూరిత సంబంధాలతో సుస్థిర అభివృద్ధి సాధించాలని నిర్ధారించుకొని 2012-13లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సాంఘిక ప్రకటించడమైందన్నారు. సెమినార్ కన్వీనర్ పున్నయ్య మాట్లాడుతూ.. అమెరికా, సౌత్ కొరియ, బ్రిటన్ దేశాల నుంచి ప్రామాణికమైన పత్రాలు అందడం సంతోషంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రల నుంచి వర్సిటీల నుంచి డిగ్రీ కళాశాలల నుంచి ఆన్‌లైన్ ద్వారా, ప్రత్యేక్షంగా 64 పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.రవీందర్‌రెడ్డి, డా.పాతనాగరాజు, డా.స్వప్న, వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాపూర్ బ్రిడ్జి మూసివేత


భారికేడ్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు

ఇందల్వాయి,జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండలంలోని లింగాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా లింగాపూర్ బ్రిడ్జి వాగును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఆదారివైపు నుంచి వెళ్లే వాహనదారులు ధర్పల్లి, సిరికొండ, భీంగల్ వాసులు తిర్మన్‌పల్లి నుంచి లోలం, ఎల్లారెడ్డిపల్లి మీదుగా ధర్పల్లికి వెళ్లాలని సూచించారు. లింగాపూర్ వాగు వద్ద ప్రమాదం జరుగకుండా ఉండేందుకు భారికేడ్‌లు ఏర్పాటు చేశారు.

క్షయ వ్యాధిగ్రస్థులు పౌష్టికాహారం తీసుకోవాలి


అవార్డు అందుకుంటున్న రెడ్‌క్రాస్ సభ్యులు

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కార్యాలయంలో గురువారం టీబీముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీపేషెంట్లకు ఆరోగ్యకిట్స్ అందించిన దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని అన్నారు. క్షయ వ్యాధిలేని జిల్లా నిర్మాణానికి అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు అంకిత్ కుమార్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తోని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ, టీబీ అధికారిణి డాక్టర్ అవంతి,కోఆర్డినేటర్లు రవిగౌడ్, లక్ష్మణ్, నిజామాబాద్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, ఎల్‌పీజీ గ్యాస్ అసోసియేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బుస్స ఆంజనేయులు, తోట రాజశేఖర్, కరిపె రవీందర్, తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్టు



నగరంలో విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై వామపక్ష విద్యార్థి సంఘాలు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఇంటి ముట్టడికి పిలుపునివ్వగా గురువారం ఉదయం నుంచి విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క. గణేష్, జన్నారపు రాజేశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం నాయక్, ఏబీవీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్, తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు.పెం డింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పాటు బెస్ట్ అవె లెబుల్ స్కీమ్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్‌రూం అంశాలపై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లతో కలెక్టర్ సమీక్ష జరిపారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున లక్ష్యసాధనకు సమష్టిగా కృషి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌కు ప్రజలు సమాచారం అందించాలని 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం స్వీకరిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని అక్రమాలకు తావు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. లబ్ధిదారులకు మెప్మా, ఐకేపీ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించేలా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను జిల్లాలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల కలిగే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాలు, కోతుల బెడద లేకపోవడం వంటి అంశాలను రైతులకు సూచించాలన్నారు. జిల్లాలో 3500 ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు చేయాల్సి ఉండగా ఇప్పటికీ 1242 ఎకరాల్లో సాగు చేస్తున్నారని మిగతా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు గదుల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాలు, పీహెచ్‌సీ హెల్త్‌సెంటర్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

చలో గోవా పోస్టర్ల ఆవిష్కరణ

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ ఆగస్టు 7న గోవాలో జరుగనుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోవాలో జరిగే అఖిల భారత ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, అన్నయ్య, శ్రీలత, బగ్గిలి అజయ్, విజయ్, బసవ సాయి, చంద్రకాంత్,జయ,బాలన్న, సదానంద్,పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఓమయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని కాలనీలలో రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు వర్షాల కారణంగా నడవలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సురేష్, ఫోరోజ్ అలీ, భానుచందర్, గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కులాస్‌పూర్‌లో దొంగల బీభత్సం

- తాళం వేసిన ఇళ్లకు కన్నం
- 5 తులాల బంగారం, 40 తులాల వెండి, రూ. 3లక్షల అపహరణ


బీరువాను ధ్వంసం చేసిన దొంగలు


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మోపాల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కులాస్‌పూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిఉన్న 11 ఇళ్లలో బుధవారం అర్ధరాత్రి చోరీకి ప్రయత్నించారు. మూడు ఇళ్లలో 5 తులాల బంగారం, 40 తులాల వెండి, 3లక్షల నగదు ఎత్తుకుపోయారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన గ్రామంలో సంచలనం సృష్టించింది. అర్ధరాత్రి వర్షం పడటంతో ఎవరూ బయటకు రాలేకపోయారు. అప్పటికే గ్రామ ప్రజలు గాఢ నిద్రలో ఉన్నారు. తాళం వేసి ఉన్న 11 ఇళ్లపై దుండగులు దొంగతనాలకు ప్రయత్నించారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదును ఎత్తుకుపోయారు. ఇందులో నరేష్ ఇంట్లో తులంన్నర బంగారం, 20 తులాల వెండి, లక్ష రూపాయల నగదును బీరువా పగలగొట్టి ఎత్తుకుపోయారు. సాయిలు ఇంట్లో లక్ష రూపాయల నగదును ఎత్తుకుపోయారు. అంజమ్మ ఇంట్లో నగదు 50వేలు, బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు. మురళి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదును ఎత్తుకుపోయారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిగతా ఎనిమిది ఇళ్లలో ఏమీ దొరకకపోవడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ చిందరవందర చేసి పోయారు. దుండగులు దొంగతనం చేసే ముందు ఇంటి పక్క ఇళ్ల తలుపుతకు గొళ్లాలు పెట్టారు. తెల్లవారు జామున లేచేసరికి ఇంటి తలుపులు ఎల్లకపోవడంతో పక్కింటి వారిని పిలిపించి గొళ్లాలను తీయించుకున్నామని బాధితులు పోలీసులకు తెలిపారు. దొంగతనం జరిగిన ఇంటి యజమానులకు సమాచారం అందించామని, వారు హుటాహుటీన ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయన్నారు. అందులో ఉన్న బంగారం, నగదు, వెండిని ఎత్తుకెళ్లిపోయారని బాధితులు పోలీసులకు వివరించారు. సంఘటన స్థలాన్ని గురువారం సాయంత్రం సీపీ సాయిచైతన్య పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరును ఆయన తెలుసుకున్నారు. ఆయన వెంట ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఎస్సై సుష్మిత, క్రైంబ్రాంచ్‌సీఐ సురేష్ సంఘటన స్థలాలకు చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు. నింధితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. గ్రామంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఒకేరోజు 11 ఇళ్లలో దొంగతనం జరగడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. దొంగలు వచ్చేముందు మారణ ఆయుధాలను తీసుకువచ్చారని బాధితులు తెలిపారు. ఒక ఇంటి వద్ద దొంగలు కత్తిని వదిలివెళ్లారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- డెమోక్రసీ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ నాయకులు

ధర్పల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుఎస్‌పీసీ జిల్లా అధ్యక్షుడు బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ శాంతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి, తహసీల్దార్లకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నాను నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అర్హత లేని డీఈవోలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను ప్రతీ రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో, నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేసి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్‌ను రూపొందించాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల సిబ్బందికి జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. గిరిజన, ఆశ్రమ పాఠశాలలోని పండిత్, పీఈటీల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యారంగంలో ఎన్‌జీవో జోక్యాన్ని నివారించాలని అన్ని జిల్లాలకు సానిటేషన్ గ్రాండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఉపాధి హామీతో పేదలను ఆదుకోవాలి

నిజామాబాద్‌కల్చరల్,జూలై 24 (ఆంధ్రజ్యోతి):పట్టణంలో ఉపాధి హామీతో పేదలను ఆదుకోవాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పేదల కోసం ఉపాధి హామీ ద్వారా ఉపాధి పొందుతున్నారని పట్టణంలో మాత్రం ఉపాధి లభించక అనేక మంది పేదలు కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పట్టణంలో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు నరేష్, అనిత, దీపిక, శ్రీదేవి, రేఖ, అమృత, యశోద, స్వప్న, సంధ్య, శంషోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆషాఢ అమావాస్య పూజలు

నిజామాబాద్ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆషాఢ అమావాస్య పూజలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం ఆషాడమాసం చివరి రోజు కావడంతో గ్రామ దేవతలకు భక్తులు బోనాలు సమర్పించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అమావాస్యను పురస్కరించుకొని ఆలయాల్లో కొలువుదీరిన దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. పితృదేవతలకు ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు నదీస్నానాలు ఆచరించి పిండ ప్రదానాలు చేశారు. అమావాస్య రోజున పితృ దేవతల పేరిట దానం చేయాలని పండితులు పేర్కొనడంతో స్వయంపాకం అందజేశారు. ఆలయాల్లో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్ హన్మాన్ ఆలయం, బోయిగల్లి హన్మాన్ ఆలయం, న్యాల్‌కల్ రోడ్‌లోని అమావాస్య అన్నదాన సమితి, కిషన్‌గంజ్‌లోని అన్నదాన సమితి ఆధ్వర్యంలో భక్తులు అన్నప్రసాదం అందజేశారు.

అమావాస్య అన్నప్రసాదం అందజేత

నిజామాబాద్ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి):అమావాస్యను పురస్కరించుకొని నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లోగల లక్ష్మీనారసింహ అమావాస్య అన్నదానం సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. గురువారం సమితి ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు దాన అందజేత

నిజామాబాద్ కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అమావాస్యను పురస్కరించుకొని గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గోమాతలకు దాన అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు గోషాలల్లో సమితి ప్రతినిధులు పచ్చగడ్డి, బెల్లం, చనగపప్పు, కూరగాయలు, ఆకు కూరలు గోషాలకు అందించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధి రామ్మోహన్ మాట్లాడుతూ అమావాస్యతో పాటు ఏకాదశి, పౌర్ణమి వంటి పర్వదినాల్లో సమితి ఆధ్వర్యంలో గోవులకు దాన అందించడం జరుగుతుందని అన్నారు. గోమాత ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, బాలశేఖర్, దయాకర్, రాజశేఖర్, నల్లనగేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ కవి సమ్మేళనానికి దేవేందర్‌కు ఆహ్వానం


ఘన పురం దేవేందర్

మోపాల్,జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాహిత్య అకాడమి దాశరథి శత జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సాహితీ సప్తాహంలో శుక్రవారం నిర్వహించే కార్యక్రమానికి తనకు ఆహ్వానం అందినట్లు ఘనపురం దేవేందర్ తెలిపారు. సాహితీ అకాడమిలో జరిగే కవి సమ్మేళనంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన కవి ఘన పురం దేవేంధర్ సారంగపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేయడం అభినంద నీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు అభినందించారు.

ప్రైమరీ పాఠశాలను సందర్శించిన టీజీవీపీ నగర అధ్యక్షుడు

మోపాల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగర సమీపంలో ఉన్న బోర్గాం(పి) గ్రామంలో గల ప్రైమరీ పాఠశాలను గురువారం టీజీవీపీ నగర అధ్యక్షుడు అఖిల్ సందర్శించి అక్కడున్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. సక్రమంగా విద్యార్థులకు భోజనం అందించాల్సిన బాధ్యత మధ్యాహ్న భోజనం ఏజెన్సీపై ఉందని అన్నారు. విద్యార్థులకు భోజనంలో పౌష్టికాహారాన్ని సరిగ్గా పెట్టకపోవడం సరికాదని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో అఖిల్ భోజనం చేశారు.

ఐటీఐలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో రెండవ దశ అడ్మిషన్ల కొరకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ బాలుర ప్రిన్సిపల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరానికి అడ్మిషన్లు జూలై 22 నుంచి 31 వరకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 5 ప్రభు త్వ ఐటిఐలలో మూడు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, మూడు ప్రైవేటు ఐటిఐలలో అడ్మిషన్లకు 14 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. నోటిఫి కేషన్ వివిధ కోర్సుల వివరాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొదటి దశలో అప్లైచేసి సీటు పొందిన వారు కేవలం ఆప్షన్లు పెట్టాలన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్సెస్సీ మెమో ప్రకారం తండ్రిపేరు, పుట్టిన తేదీ ఆధార్ కార్డులో ఉండేలా చూసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 9948195654, 9490057403 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కొత్త రైల్వేలైన్ ఎంపీ అర్వింద్ కృషి ఫలితమే : బీజేపీ

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్, ఆర్మూర్, పటాన్‌చెరు కొత్త రైల్వేలైన్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ అర్వింద్ కృషి ఫలితమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వేలైన్ ప్రాజెక్టు మంజూరు కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను అనేకసార్లు కలిసి విజ్ఞప్తి చేశారని అన్నారు. అర్వింద్ ప్రత్యేక చొరవతో ఆర్మూర్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్నారు. 250 కిలోమీటర్ల పొడువైన ఈ నూతన రైలు మార్గం నిర్మల్, నిజామాబాద్, బోధన్, సంగారెడ్డి వంటి కీలక ప్రాంతాలను కలుపుతుందన్నారు. ఈ రైల్వేలైన్ పూర్తయితే ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు మహారాష్ట్ర వాసులకు హైదరాబాద్, పటాన్‌చెరు ప్రయాణం మరింత సులభతరం అవుతుందన్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంతాల్లో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉన్నందున ఈ నూతన రైల్వేలైన్ పారిశ్రామిక వ్యవసాయ, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

ప్రతీ రోజూ పావనం

(ఐదో పేజీ తరువాయి)

శ్రావణమాసం నెల రోజుల పాటు పండుగలు, పర్వదినాలు ఉన్నాయి. జూలై 29మంగళవారం గరుడ పంచమి, ఆగస్టు 2 అష్టమి, ఆగస్టు 5 శుక్లపక్ష ఏకాదశి, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం, వారాహీ జయంతి, 9 రాఖీ పౌర్ణమి, 11న రాఘవేంద్ర ఆరాధనోత్సవాలు, 15న స్వాతంత్ర్య దినోత్సవం, 14న బలరామ జయంతి, 16న శ్రీకృష్ణ అష్టమి, 17న సింహాసంక్రమణం, 19న బహుళపక్ష ఏకాదశి, 23న పొలాల అమావస్యతో శ్రావణ మాసం ముగుస్తుంది.

శ్రావణం పుణ్యప్రదమైన మాసం:సుహాష్ శాఖాయ్, అర్చకుడు

శ్రావణమాసంశివుడికి, విష్ణుమూర్తికి ప్రీతికరమైన, భక్తులకు పుణ్యాన్ని అందించే మాసం. నెల రోజులపాటు భక్తులు శివారాధనలో ఉం టే భగవద్ అనుగ్రహం లభిస్తుంది. మంగళవారం మహిళలు సౌభాగ్యాన్ని కోరుకుంటూ మంగళగౌరి వ్రతం నిర్వహించాలి. శుక్రవారం రోజు లక్ష్మీదేవి అనుగ్రహం కోసం పూజించి ముత్తయిదువులకు వాయినం అందించడం శుభప్రదం.

ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాటు
విజయరామారావు, దేవాదాయశాఖ సహాయ కమిషనర్

శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయాల్లో పూజలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. నీలకంఠేశ్వర ఆలయం, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయం, శంభు లింగేశ్వర తదితర ప్రసిద్ధ శివాలయాల్లో లక్ష బిల్వార్చన పూజలు జరగనున్నాయి. విష్ణు ఆలయాల్లో శనివారం అభిషేకాలతో పాటు అర్చన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశాం. వరలక్ష్మీ వ్రతం రోజున ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నాం. భక్తులు నెలరోజుల పాటు పూజాదికార్యక్రమాలు చేసుకునేందుకు ఆలయాల తరపున అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం.

ఐదు గ్రామాల మధ్య జల వివాదం

- తూము నిర్మాణ విషయంలో అభ్యంతాలు

జక్రాన్‌పల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): రామడుగు కుడి కాలువ తూము నిర్మాణ పనుల్లో ఐదు గ్రామాల మధ్య నెల రోజుల నుంచి వివాదం కొనసాగుతోంది. జక్రాన్‌పల్లి మండలం చింతలూర్ గ్రామ పరిధిలో గల రామడుగు ప్రాజెక్టు కుడికాలువ నిర్మాణంలో చింతలూర్ గ్రామానికి ఈ తూము నిర్మాణ పనుల కోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నిధులు మంజూరు చేయించారు. దీంతో చింతలూర్ గ్రామస్థులు రామడుగు ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణ విషయమై తూము పనులు చేపట్టేందుకు వారి పరిధిలో పనులు చేపట్టేందుకు కాలువ తీయించారు. దీంతో గురువారం వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ, వాడి, భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్, చేంగల్, జక్రాన్‌పల్లి మండలం చింతలూర్ ఆయకట్టు పరిధి రైతులతో ఈ ఐదు గ్రామాల మధ్య ఈ తూము నిర్మాణ విషయంలో వివాదం నెలకొంది. ఈ ఐదు గ్రామాల ఆయకట్టు రైతులు ఘటన స్థలానికి చేరుకోవడంతో ఈ ఐదు గ్రామాల ఆయకట్ట రైతుల మధ్య వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు జక్రాన్‌పల్లి, భీమ్‌గల్, వేల్పూర్ ఇరిగేషన్ అధికారులతో పాటు జక్రాన్‌పల్లి ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ రెడ్డి, ఎస్సై ఎండీ మాలిక్ రహ్మాన్‌తో పాటు వేల్పూర్, భీమ్‌గల్ పోలీస్‌లు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఐదు గ్రామాల ఆయకట్టు రైతులతో ఈ రామడుగు కాలువ ఆయకట్టు రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ ఐదు గ్రామాల ఆయకట్టు రైతులతో అధికారులు మాట్లాడి ఎట్టకేలకు నిర్మాణం చేపట్టే తూము వద్ద మొరం పోయించి పనులను నిలిపివేశారు. ఏదిఏమైనప్పటికీ చింతలూర్‌లో తూము నిర్మాణ పనులు చేపడుతామని చింతలూర్ గ్రామస్థులు అధికారులకు తేల్చి చెప్పారు.

నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా స్వప్న

సుభాష్‌నగర్,జూలై 24(ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా స్వప్నకు బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా ఉన్న స్వప్నకు ఎస్‌హెచ్‌వోగా ఫుల్ అడిషనల్‌చార్జి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నిరోజుల క్రితం ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన దిలీప్‌కుమార్‌ను సలాబత్‌పూర్ చెక్‌పో స్టుకు బదిలీచేయడంతో నిజామాబాద్ ఎస్‌హెచ్‌వో గతకొన్ని రోజులుగా ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌వోగా సుశ్మితవ్యవహరించారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా ఉన్న స్వప్నకు ఎస్‌హెచ్‌వోగా ఉత్తర్వులుజారీ చేయడంతోఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఖాళీగా ఉంది. ఆ స్థానంలో టాస్క్‌ఫోర్స్ సీఐగా పనిచేస్తున్న విలాస్‌ను ఏఈఎస్‌గా అదనపు బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వైద్యశాఖలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు

సుభాష్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య శాఖలో వివిధ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వం అనుమతించిన బయోకెమిస్ట్ డిస్టిక్, ఎపిడెమియాలజిస్ట్, జిల్లా డేటామేనేజర్, సైకాలజిస్ట్ పోస్టుల కోసం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జూలై 25 నుంచి 30 వరకు ఉదయం 10.30ల నుంచి 5గంటల వరకు జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

సర్వీస్ బుక్ పోయినది

బోధన్, రాకాసిపేటలోని MRO ఆఫీస్ వెనుక, వార్డ్ నెం.5, ఇంటి నెం.1-1-181/1/A/1 నివాసి అయిన మీర్జా షాబాజ్ ఆలం అనే నేను, దివంగత మీర్జా అబ్దుల్ ఖాదర్, నా తండ్రి దివంగత మీర్జా అబ్దుల్ ఖాదర్ యొక్క అసలు సర్వీస్ బుక్ 15-07-2025న అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ప్రయాణంలో ఉన్నప్పుడు పోయిందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. ఇది నా తల్లి పెన్షన్ సవరణ కోసం బోధన్ మున్సిపల్ కార్యాలయం నుండి తెచ్చాను. జాగ్రత్తగా వెతికినా, అది దొరకలేదు. ఎవరికైనా అది దొరికితే లేదా దానికి సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే, దయచేసి (8317683579, 9505918622/ mirza.shabaaz12@gmail.com) నంబర్లలో సంప్రదించండి.

చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,00,500	రూ.92,700	రూ.1190

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1: ది ఫెంటాస్టిక్-4 (తెలుగు) (10.25)
: సయ్యారా (హిందీ) (1.00)
: జురాసిక్ వరల్డ్ (ఇంగ్లీష్) (4.10)
:హరిహర వీరమల్లు (7.00, 10.20)
స్క్రీన్-2 : హరిహర వీరమల్లు (9.40, 1.00, 4.20, 7.40, 11.00)
స్క్రీన్-3 : హరిహర వీరమల్లు (11.05)
: మహావతార్ నర్సింహా (2.25, 7.50)
: ది ఫెంటాస్టిక్-4 (ఇంగ్లీష్) (5.15, 10.40)
స్క్రీన్-4 :సైయ్యారా (హిందీ)(10.20, 1.30, 4.40, 7.50, 11.00)



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 :హరిహర వీరమల్లు (1.25, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2: హరిహర వీరమల్లు (11.00)
:మహావతార్ నరసింహా (1.55, 7.30)
:ది ఫెంటాస్టిక్-4 (3డి తెలుగు) (4.30, 10.30)
స్క్రీన్-3: ది ఫెంటాస్టిక్-4 (3డి తెలుగు) (11.00)
:సయ్యారా (హిందీ) (1.20, 4.20, 7.30, 10.20)

దేవి: జూనియర్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్: హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ది ఫెంటాస్టిక్-4 (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కొత్తపల్లిలో ఒకప్పుడు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్